# అంకితభావంతో పనిచేస్తే పురస్కారాలు




రేపల్లెరూరల్, న్యూస్‌లైన్: అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులకు పురస్కారాలు దక్కుతాయని ఎంసీఏ ఉపాధ్యక్షుడు వేజెళ్ల ప్రకాశరావు చెప్పారు. మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న పోలీస్ అధికారులకు నిర్వహించిన సత్కార సభలో ఆయన పాల్గొన్నారు. ప్రజల్లో మమేకమై పోలీస్ శాఖకు వన్నె తేవాలన్నారు. సీఐలు యూ.నాగరాజు, సూర్యనారాయణరెడ్డి, ఎస్ఐ అవ్వారు వెంకటబ్రహ్మాం, పి.శేషగిరిరావులను దుశ్శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంసీఏ సభ్యులు పూర్ణచంద్రరావు, వాసుదేవరావు, బాపారావు తదితరులు పాల్గొన్నారు.


సాక్షి గుంటూరు మంగళవారం 1 ఆగస్టు 1 20 2013

మన రేపల్లె




విధి నిర్వహణలో విశిష్ట సేవలందించి శాంతి భద్రతలను కాపాడే విధంగా బాధ్యతలు నిర్వహించిన పట్టణ సీఐ యు.నాగరాజు, రూరల్‌సీఐ సూర్యనారాయణరెడ్డి, ఎస్ఐ ఏ.వి బ్రహ్మాంలను సోమవారం ఇండియన్ మెడికల్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంసీఏ హాలులో దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంసీఏ ఉపాధ్యక్షుడు డాక్టర్ వి.ప్రకాశరావు, డాక్టర్ వాసుదేవరావు, డాక్టర్ రాధాకృష్ణమూర్తి, వడ్లమూడి సాంబశివరావు, రాజశేఖర్, జి.బాపారావు, ప్రభల సుబ్రహ్మణ్యాం, కన్నెగంటి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. (ఆన్‌లైన్ –రేపల్లె)


ఆంధ్రజ్యోతి ఆగస్టు 20 2013